నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
10 | మహబూబ్‌నగర్, మంగళవారం 13 మే 2025 | MAHABUBNAGAR NARAYANPET

అధికారులు విచారణకు రావడంతో తూకం వేయకుండా వెనుదిరుగుతున్న హమాలీలు

- దళారులు, మిల్లర్లకు ఆదాయ వనరుగా సెంటర్లు
- మార్కెట్‌లో కొనుగోలు చేసి కేంద్రాల్లో విక్రయాలు
- రాత్రికి రాత్రే ధాన్యం తరలిస్తున్న కన్నడ రైతులు
- ధర, బోనస్‌ను సొమ్ము చేసుకుంటున్న వైనం
- తెలంగాణ రైతులకు అన్యాయం
- విచారణకు ఆదేశించిన గద్వాల అదనపు కలెక్టర్

కొనుగోల్‌మాల్

బినామీ రైతుల పేరుతో కొంటున్న ధాన్యం

- ధాన్యం అమ్ముకునేందుకు అవస్థలు పడ్తున్నాం
- గద్వాల కలెక్టరేట్ వద్ద నిరసనలో రైతులు
- కర్షకులను కాంగ్రెస్ దగా చేస్తుంది : బీఆర్ఎస్‌వీ నేత కుర్వ పల్లయ్య



గద్వాల కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

గద్వాల, మే 12 : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మాలంటే మార్కెట్‌లో తమను నిండా ముంచుతున్నారని రైతులు ఆగ్రహం చెందారు. తరుగు పేరుతో నిలువుగా ముంచుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం జోగుళాంబ గద్వాల కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత నాగర్‌దొడ్డి వెంకట్రాములు, 20మంది రైతులు బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు, అధికార పార్టీ నాయకులు తమను దగా చేస్తున్నారని కన్నెర్ర చేశారు. తరుగు పేరుతో క్వింటాకు రెండున్నర కిలోలు తీస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్‌వీ నేత పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో 69 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రతి సెంటర్‌లో నిర్వాహకులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు, ప్రతి రైతుకూ అవసరమైన గన్నీ బ్యాగులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని దుయ్యబట్టారు. వాస్తవంగా కేంద్రాల్లో బస్తాకు 40 కేజీలు, బస్తా బరువు మాత్రమే తూకం వేయాలని ఆదేశాలు ఉన్నా.. అవేమీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే వెంటనే గన్నీ బ్యాగులు ఇచ్చి కల్లాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక, రాయలసీమ నుంచి ఇక్కడికి కొందరు దళారులు ధాన్యం తెచ్చి అమ్ముకుంటున్నారని, ఈ విషయంపై ఉన్న తాధికారులు విచారణ జరపాలన్నారు. రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న ప్రభుత్వంపై రైతులు తిరగబడే రోజులు తొందర్లోనే వస్తాయని హెచ్చరించారు. అనంతరం అయిజ మండలంలోని రాజపురం, పులికల్, బైనపల్లి తదితర సెంటర్లలో జరుగుతున్న దోపిడీ గురించి కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో నాయకులు నవాజు, మైబు, మగ్బూలు, ఆంజనేయులు, ప్రకాశ్, భీమన్న, మోజేశ్, రైతులు శేఖర్, ఆంజనేయులు, దస్తగురి, నాగరాజు, రాఘవ, గోవింద్, తేజ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు దోపిడీని అరికట్టాలి

గద్వాల, మే 12 : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మాలంటే మార్కెట్‌లో తమను నిండా ముంచుతున్నారని రైతులు ఆగ్రహం చెందారు. తరుగు పేరుతో నిలువుగా ముంచుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం జోగుళాంబ గద్వాల కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత నాగర్‌దొడ్డి వెంకట్రాములు, 20మంది రైతులు బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు, అధికార పార్టీ నాయకులు తమను దగా చేస్తున్నారని కన్నెర్ర చేశారు. తరుగు పేరుతో క్వింటాకు రెండున్నర కిలోలు తీస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్‌వీ నేత పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో 69 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రతి సెంటర్‌లో నిర్వాహకులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు, ప్రతి రైతుకూ అవసరమైన గన్నీ బ్యాగులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని దుయ్యబట్టారు. వాస్తవంగా కేంద్రాల్లో బస్తాకు 40 కేజీలు, బస్తా బరువు మాత్రమే తూకం వేయాలని ఆదేశాలు ఉన్నా.. అవేమీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే వెంటనే గన్నీ బ్యాగులు ఇచ్చి కల్లాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక, రాయలసీమ నుంచి ఇక్కడికి కొందరు దళారులు ధాన్యం తెచ్చి అమ్ముకుంటున్నారని, ఈ విషయంపై ఉన్న తాధికారులు విచారణ జరపాలన్నారు. రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న ప్రభుత్వంపై రైతులు తిరగబడే రోజులు తొందర్లోనే వస్తాయని హెచ్చరించారు. అనంతరం అయిజ మండలంలోని రాజపురం, పులికల్, బైనపల్లి తదితర సెంటర్లలో జరుగుతున్న దోపిడీ గురించి కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు.

గద్వాల, మే 12 : ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారుల పాలు కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీంతో మధ్యవర్తులను నమ్ముకోకుండా నేరుగా సెంటర్లకు పంట ఉత్పత్తులను తరలించి విక్రయించి కర్షకులు మద్దతు ధర పొందేవారు. ఈ క్రమంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా సెంటర్ల నిర్వాహకుల తోపాటు మిల్లర్లు, దళారులకు ఆదాయ వనరులుగా మారాయి. కొందరు కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై వారు పంట పండించకున్నా.. పండించినట్లు ఇతరుల పేర్ల మీద ఉన్న భూమి పాస్‌పుస్తకాల ఆధారంగా ధాన్యం విక్రయాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గద్వాల, కేటీదొడ్డి మండలాల్లో విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నట్లు సమాచారం. ఈ విషయం అధికారులకు తెలిసినా.. అమ్యామ్యాలకు ఆశపడి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై రైతులు ఫిర్యాదు చేస్తేనే తప్పా అధికారులు సెంటర్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. తమకు గన్నీ బ్యాగులు ఇవ్వమంటే లేవని చెబుతూనే కర్ణాటక నుంచి రాత్రికి రాత్రే కేంద్రాలకు అక్రమంగా తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారట. శనివారం కేటీదొడ్డి మండలం కొండాపురం రైతులు ఐకేపీ సెంటర్‌కు తాళం వేసి నిరసన తెలియజేశారు. ఈ ఘటన మరువకముందే గద్వాల మండలం కొత్తపల్లి, రేకులపల్లి కొనుగోలు సెంటర్లలో అక్రమాలపై అధికారులకు ఆలస్యంగా ఫిర్యాదులు అందాయి. దీంతో అప్రమత్తమైన 'అధికారులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న' చందంగా అదనపు కలెక్టర్ ఆదేశాలతో సెంటర్లను తనిఖీ చేయడానికి సిద్ధమయ్యారు. సెంటర్లల్లో తవ్వే కొద్దీ అక్రమాలు బటయపడుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

మన రైతులకు అన్యాయం

జోగుళాంబ గద్వాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక ప్రాంతంలో రైతులు మార్కెట్, బయట ధాన్యం విక్రయిస్తే మద్దతు ధర రూ.1,900 నుంచి రూ.2,100 మాత్రమే లభిస్తుంది.. అదే తెలంగాణలోని కొనుగోలు సెంటర్లలో విక్రయిస్తే ధర రూ.2,300తో పాటు బోనస్ రూ.500 అందుతుంది. ఇది గ్రహించిన కొందరు రైతులు, దళారులు బయట నుంచి ధాన్యం కొనుగోలు చేసి బినామీ రైతుల పేర ఇక్కడ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో తెలంగాణ రైతులకు అన్యాయం జరుగుతున్నది.

.. ఇలాంటి ఘటనలు ఆలస్యంగా గద్వాల మండలంలోని కొత్తపల్లి, రేకులపల్లి సెంటర్లలో వెలుగుచూశాయి. కొత్తపల్లి కొనుగోలు సెంటరల్లో ఓ దళారీ మార్కెట్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తన సమీప బంధువుల పేర 663 బస్తాలు విక్రయించారు. అయితే దళారీ సమీప బంధువుకు 18 ఎకరాల పొలం ఉండగా.. నలుగురు రైతులకు కౌలుకిచ్చాడు. అతడు పొలం కూడా సాగు చేయలేదు. కాని సాగు చేసినట్లు చూయించి కొత్తపల్లి సెంటర్‌లో ధాన్యం విక్రయించాడు. ఈ ధాన్యాన్ని అలంపూర్‌లోని ఓ మిల్లుకు ఇప్పటికే తరలించారు. ఇదే బాగుందని భావించిన సదరు దళారీ మరో 500 సంచులు రేకులపల్లి కొనుగోలు సెంటర్‌లో విక్రయించడానికి తీసుకొచ్చాడు. అనుమానం వచ్చిన రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం ఎక్కడ నుంచి తెచ్చావని సదరు వ్యక్తిని ప్రశ్నించగా గతేడాది పండించిన ధాన్యం మిల్లులో భద్రపరిచానని చెప్పాడు. అధికారులు మిల్లు యజమానిని ప్రశ్నించగా ఏ రైతు తమ మిల్లులో ధాన్యం భద్ర పర్చలేదని చెప్పడంతో అసలు విషయం బయట పడింది. ఈ తతంగం జరుగుతున్న సమయంలో 18 ఎకరాల భూమి కలిగిన రైతు భూమిని, కౌలు చేసుకున్న రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు సెంటర్‌కు తీసుకరావడం.. అప్పటికే ఆ రైతు పేర ధాన్యం కొనుగోలు చేయడంతో అసలు విషయం వెల్లడైంది.

అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. దళారీ తెచ్చిన 500 సంచుల్లో 140 సంచులు తూకం వేశారు. అయితే అధికారులు ఈ ధాన్యం కొనుగోలును నిలిపివేశారు. కాగా శనివారం కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు తమ ధాన్యం కొనుగోలు చేయడం లేదని, గన్నీ బ్యాగులు ఇవ్వకుండా వేధిస్తున్నారని, రాత్రికి రాత్రే కర్ణాటక ధాన్యం సరిహద్దులోని కేటీదొడ్డి మండలంలోని కొన్ని సెంటర్లకొస్తే వాటిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఐకేపీ సెంటర్‌కు తాళం వేసిన సంగతి విదితమే. ఇలా సెంటర్ల నిర్వాహకులు దళారులు, మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ చేస్తూ నిజమైన రైతులకు అన్యాయం చేస్తున్నారు.

కొనుగోళ్లు నిలిపివేసిన అధికారులు

పట్టించుకోని అధికారులు

'తలా పాపం తిలా పిడికెడు' అన్న చందంగా ధాన్యం కొనుగోళ్ల అక్రమాల్లో అందరూ సూత్రధారులే అన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. బయట పడినప్పుడే అధికారులు హడావుడి చేస్తున్నారే తప్పా.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టడం లేదని ఆరోపణలు మూట గట్టుకుంటున్నారు. కేంద్రాల్లోని తతంగమంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నదని రైతులు ఆరోపిస్తున్నారు. అక్రమాల్లో సెంటర్ల నిర్వాహకుల తోపాటుమిల్లర్లు, వ్యవసాయ విస్తరణాధికారుల పాత్ర ఉండడం.. వీరికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని.. అందుకే ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని కొనుగోలు సెంటర్లలో జరుగుతున్న అక్రమాలపై ఇప్పటికైనా పౌర సరఫరా శాఖాధికారులు దృష్టి సారించి అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

ఎకరాకూ రూ.60 లక్షలు ఇవ్వాలి

ఊట్కూర్ మండలం తిప్రాస్‌పల్లి గ్రామసభకు హాజరైన ఆర్డీవోకు సమస్యలను వినిపిస్తున్న రైతులు

- ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- పేట-కొడంగల్ లిఫ్ట్‌లో భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్
- ఊట్కూరు మండలంలో గ్రామ సభలు

ఊట్కూర్, మే 12 : ఎకరాకు రూ.60 లక్షలు చెల్లించాలని, కోల్పోయే భూమికి బదులు మరో చోట భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు డిమాండ్ చేశారు. ఎత్తిపోతలలో భాగంగా భూసేకరణ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో సోమవారం నారాయణపేట ఆర్డీవో రాంచందర్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఊట్కూర్ మండలం బాపురం, తిప్రాస్‌పల్లి, పులిమామిడి, జీర్ణహళ్లి, పెద్దపొర్ల గ్రామాల్లోని సభలకు సంబంధిత శాఖాధికారులు హాజరయ్యారు. ముందుగా ఓపెన్ కెనాల్, పైపులైన్, సంప్‌హౌస్, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాల్లో భూములు కోల్పోయే రైతుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎత్తిపోతల్లో భాగంగా భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా ఊట్కూర్ పెద్ద చెరువు, నారాయణపేట మండలం పేరపళ్ల జాయమ్మ చెరువుకు సాగునీరు అందించేందుకు సర్వే పూర్తి చేశామని తెలిపారు. సర్వేపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించి ఆదుకుంటామని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే పూర్తి చేయడంతో కొలతల్లో తేడాలు ఉన్నాయని, రీ సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్వే పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా పరిహారం చెల్లింపు విషయాన్ని ప్రభుత్వం చెప్పడం లేదని, మరో నెల రోజుల్లో వానకాలం పంట సాగుకు పొలాలను సిద్ధం చేయాల్సి ఉందన్నారు. అధికారులు భూ సేకరణ చేపడితే పెట్టుబడులు నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో తాసీల్దార్ చింతరవి, ఇరిగేషన్ ఫేజ్ -1, ఫేజ్-2 డీఈలు చేతన్, వెంకటరమణ, ఏఈఈ సురేశ్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రా రెడ్డి, ఆర్ఐ, ఏవో పాల్గొన్నారు.

రైతుల పడిగాపులు

- మిల్లుల వద్ద అన్‌లోడ్‌కు తప్పని నిరీక్షణ

కల్వకుర్తి రూరల్, మే 12 : మిల్లులకు వరి ధాన్యం తరలించిన రైతన్నలు వాటిని దింపించుకోవడానికి రోజుల కొద్ది నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంటున్నది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అరిగోస పడుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఓ రైస్ మిల్లు వద్దకు ట్రాక్టర్‌ల్లో తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని వే బ్రిడ్జిలో తూకం వేశాక ఖాళీ చేసేందుకు రోజులు పడిగాపులు కాస్తున్నామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ట్రాక్టర్ల నుంచి ఖాళీ చేస్తే తమకు ట్రాక్టర్ కిరాయినైనా కొంతమేరకు కలిసివస్తాయంటున్నారు. పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధరను తగ్గించినా, క్వింటాకు ఐదు కిలోల వరకు తరుగు తీసినా, గన్నీ బ్యాగులు ఇవ్వకున్నా తాము కిమ్మనకుండా మిల్లర్లు నిర్ణయించిన ధరకే విక్రయిస్తున్నామని అన్నదాతలు చెబుతున్నారు. దీనికి తోడు మిల్లు వద్దకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయకపోవడంతో రోజుల తరబడి నిరీక్షించేలా చేయడం సరైంది కాదంటున్నారు. అనుకోకుండా వర్షం వస్తే తమ పరిస్థితి ఏంటని తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు కొంటారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇల్లు, పిల్లలను వదిలి ఇలా మిల్లుల వద్ద వేచి ఉండాల్సిన దుస్థితిని నెలకొన్నదని దీనంగా చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ధాన్యాన్ని వేగంగా అన్‌లోడ్ చేయించాలని వేడుకుంటున్నారు.

కల్వకుర్తిలోని ఓ మిల్లు వద్ద ధాన్యం లోడ్లతో వేచి ఉన్న ట్రాక్టర్లు

పరిహారం ఇవ్వాల్సిందే..

- భారత్‌మాల రోడ్డు బాధితుల ధర్నా



నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా చేస్తున్న రైతులు

అయిజ రూరల్, మే 12 : భారత్‌మాల రోడ్డులో భూమి కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం అందజేయాలని కోరుతూ మండలంలోని దేవబండ గ్రామానికి చెందిన రైతులు సోమవారం భారత్‌మాల రోడ్డుపై ధర్నాకు దిగారు. గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు చెందిన భూములను భారత్‌మాల రహదారికి స్వాధీనం చేసుకోగా వారికి ఒకటో విడుత డబ్బులు నామమాత్రంగా రావడంతో ఆవేదన చెంది ధర్నా దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని మండిపడ్డారు. రహదారి నిర్మాణం కోసం బోర్లు, బావులు, చెట్లు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు నయాపైసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని లేకపోతే జిల్లా కార్యాలయాలను ముట్టడించి ఆందోళన చేస్తామని రైతులు మండిపడ్డారు.

మా భూమి మాకు ఇప్పించండి

- పాదయాత్రగా వెళ్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దంపతులు

పాదయాత్ర చేస్తున్న రవి, గీత

బిజినేపల్లి, మే 12 : మా భూమి మాకు ఇప్పించాలంటూ యువ దంపతులు తండా నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు పాదయాత్రగా వెళ్లి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం మండలంలోని బొడుసుగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పలతండాకు చెందిన రవి, గీత భార్యాభర్తలు. గ్రామ పంచాయతీ పరిధిలోని 253సర్వే నెంబర్‌లో రవి తండ్రి పేర 4ఎకరాల 25గుంటల భూమి ఉండేదని, అందులో బాటకోసం 15 గుంటల భూమి పోయిందన్నారు. కాగా ఆర్థిక ఇబ్బందుల వల్ల అందులో ఎకరం భూమిని అమ్ముకున్నట్లు తెలిపారు. ఇదిపోనూ ప్రస్తుతం 3ఎకరాల 10 గుంటల భూమి ఉండాల్సి ఉందని, ఆన్‌లైన్, పాస్‌పుస్తకంలో 3 ఎకరాల 10గంటల భూమి ఉన్నప్పటికీ మోకాపై కేవలం 2 ఎకరాలు మాత్రమే ఉందన్నారు. ఇంకా ఎకరం 10 గుంటల భూమికోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, పోలీస్ స్టేషన్‌లోనూ పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేక పోయిందన్నారు. కనీసం ఉన్న తాధికారుల కైనా తమగోడు విన్నవిస్తే సమస్య పరిష్కారమవుతుందన్న ఉద్దేశ్యంతో పాదయాత్రగా కలెక్టరేట్‌కు వెళ్లి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు దంపతులు తెలిపారు.

గన్నీ బ్యాగుల కొరతపై కలెక్టర్ సీరియస్

- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీఎస్‌వో
- పలు కేంద్రాలకు బ్యాగులు సరఫరా
- ధాన్యం లిఫ్టింగ్ చేసేందుకు లారీల ఏర్పాటు

కొల్లూరులో ధాన్యం లిఫ్టింగ్‌ను పరిశీలిస్తున్న డీఎస్‌వో

నమస్తే ఎఫెక్ట్

నవాబ్‌పేట, మే 12 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన గన్నీ బ్యాగుల కొరతతో అన్నదాతల పడిగాపులు..అనే కథనానికి కలెక్టర్ విజయేందిర బోయితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు స్పందించారు. కలెక్టర్ ఆదేశాను సారం డీఎస్‌వో శ్రీనివాస్, నవాబ్‌పేట తాసీల్దార్ శ్రీనివాస్, ఏపీఎం జీవరత్నం నవాబ్‌పేట, కొల్లూరు, లింగంపల్లి, చౌడూర్‌లో ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. డీఎస్‌వో ఆయా కేంద్రాల వద్ద పరిస్థితులను పరిశీలించి, రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు. గన్నీ బ్యాగుల కొరత ఉందని రైతులు, నిర్వాహకులు తెలపడంతో నవాబ్‌పేటకు 11వేల బ్యాగులు, గురుకుంటకు 11వేలు, చౌడూరుకు 11వేల బ్యాగులు తెప్పించి అందజేశారు. అలాగే కొల్లూరు, లింగంపల్లి కేంద్రాలకు ధాన్యం లిఫ్టింగ్ చేసేందుకు లారీలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కొరత ఏర్పడిన తక్షణమే తమకు సమాచారం అందజేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జడ్చర్ల పీఎస్ వద్ద ధర్నా

- తమను ఆదుకోవాలని మృతుల కుటుంబాల డిమాండ్

జడ్చర్లటౌన్, మే 12 : కరెంట్ స్తంభాలు పాతుతుండగా.. విద్యుదాఘాతంతో మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం వ్యవసాయ పొలంలో స్తంభాలు పాతుతుండగా ఆంజనేయులు, మనీశ్‌కుమార్ మృతి చెందారని.. రెండు కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇరువురి మృతికి కారణమైన విద్యుత్ ఏఈ, లైన్‌మెన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. మృతుల కుటంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. దాదాపు అర్ధగంట పాటు ఆందోళనతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎస్సై జయప్రసాద్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేస్తామని నచ్చజెప్పారు. దీంతో ధర్నారు విరమించారు. ఆ తర్వాత విద్యుత్ అధికారులతో మృతుల కుటుంబ సభ్యులు చర్చించారు.

జడ్చర్ల పీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

పీర్లగుట్టలో దాహం కేకలు

డబుల్‌బెడ్రూంల వద్ద ఖాళీ బిందెలతో మహిళలు

వనపర్తి టౌన్, 12 : జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద తాగునీటి కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. కాలనీ వాసులకు మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాల్సి ఉండగా సక్రమంగా నీటి సరఫరా చేయడం లేదు. ఆ ప్రాంతానికి నీటిని సరఫరా చేసే మున్సిపల్ సిబ్బంది రెండు, మూడు రోజులకు ఒకసారి ఇష్టానుసారంగా సరఫరా చేయడంతో తాగునీటి కోసం పడిగాపులు కాసి ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై నీటిని సరఫరా చేసే సిబ్బందిని అడుగగా తమ ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతామని దురుసుగా చెప్తున్నారని ఆరోపించారు.

నీటికి కటకట

- రెండునెలలుగా దాహందాహం

అడ్డాకులలో తాగునీటి కోసం వేచి ఉన్న ప్రజలు

మూసాపేట, మే 12 : అడ్డాకుల మండలంలోని ఎస్సీ కాలనీలో మిషన్‌భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కాలనీ వాసులు పంచాయతీ కార్యదర్శి సరస్వతికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అసలే ఎండాకాలం.. నీళ్లు లేకపోతే ఏం పనులు జరగవు. సెలవులు కావడంతో ఇంటి వద్ద పిల్లలు, పెద్దలు ఉండడంతో నీటి వినియోగం పెరుగుతుందని కాలనీవాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కార్యదర్శి సరస్వతిని వివరణ కోరగా.. నా దృష్టికి ఎవరూ తేలేదు. నేనే ముందస్తుగా కాలనీలో వాల్స్‌ను పెట్టించాను. ఇంకా ఏమైనా రిపేర్లు ఉంటే త్వరలోనే చేయిస్తానని తెలిపారు.

ఆన్‌లైన్‌లో లోన్ ఇస్తామని టోకరా

- రూ.4లక్షల మాయం

అలంపూర్ చౌరస్తా, మే 12 : ఆన్‌లైన్‌లో లోన్ ఇస్తామని నమ్మబలికి వ్యక్తి నుంచి రూ.4లక్షలు మాయం చేసిన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం ఉండవెల్లి మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన కుర్వ మహేశ్ మార్చి 31వ తేదీన ఫోన్ చూస్తుండగా ఫెస్‌బుక్‌లో ధని యాప్ ఆన్‌లైన్ లోన్ గురించి పోస్ట్ చూసి అందులో ఇచ్చిన నెంబర్‌కు ఫోన్ చేశాడు. ఫోన్ లిఫ్ట్ చేసిన వ్యక్తి మీకు లోన్ కావాలా అని అడుగగా మహేశ్ అవునని సమాధానం ఇచ్చాడు. మళ్లీ ఏ